# పగటిమనిషి అను మందుకధ

డి.ప్రభాకర్



బాగా ప్రొద్దు పోయింది.

శమంత నిద్రపోతూంది.

నాకు రావలసిన నిద్ర టేబుల్‌మీది ఫైళ్ళనిచూసి భయపడి పారిపోయింది. అంచేతనే నేను గడియారంతో సంబంధం లేకుండా పరీక్షకెళ్ళే ఫస్ట్‌క్లాస్ కుర్రాడిలా బుద్ధిగా కూచుని వ్రాసుకుంటున్నాను - వ్రాసింది చదువుకుంటున్నాను.

తలుపు టకటక మోగింది.

మళ్ళీ మళ్ళీ మోగింది.

ఆ మోగిన తలుపు మాది. నేను 'ఎవరూ' అందా మనుకున్నాను, కాని అప్పటికే అవతలినుండి "వదినగారూ! వదినగారూ! కొంచెం తలుపు తియ్యండి" అని విన్పించింది.

అలా విన్పించిన కంఠం ఆడకంఠం. ఆ ఆడ కంఠం కోకిల కంఠమే గానీ ... కాకులు తరుముతున్న కోకిలమ్మ కంఠంలా వుంది!

"శమీ! శమీ! నీ కోసం యెవరో వచ్చేరు"

"అబ్బ! మీరే కాస్త లేచి చూద్దురూ"

కాస్తేం మొత్తం మనిషినేలేచేను. వెళ్ళి తలుపు తీసేను. చూసేను

వాటీజ్ దిస్! నే నేం చూస్తున్నాను మా అందమైన వాడలో, అందమైన మేడలో (అఫ్‌కోర్స్ అద్దెదే కావొచ్చు) అందంగా వుండే అందాల రాజకుమారి (ఇదే గనక జానపద కథైతే ఏడు మల్లెపూవ్వులెత్తు తూగి వుండేది). చిందర వందరైన గడ్డివామిలా రేగిన జుట్టుతో, కుడికన్ను వుబ్బి పై పెదవి వాచి, గాయపడిన శరీరంతో గుడ్డల్నిండా రక్తంతో, చొట్టలు బడ్డ బిందెలా, చెదలుతిన్న కొత్త పుస్తకంలా, మురుగులో పడిన తెల్లకాగితంలా గజ గజ వణకుతూ నిలబడి వుంది. నిలబళ్ళేక తూలుతూంది. పరుగెట్టుకొచ్చినట్లు వగరుస్తూంది, సింహం అడుపులు విన్న కుందేలు పిల్లలా బెదురు బెదురుగా దిక్కులు చూస్తూంది!

రాజకుమారి అప్పుడప్పుడు మా యింటికి రావటం, నేను ఆదివారాలు ఆఫీసు పని ముట్టుకో నంత సాధారణమైన విషయం.

అయితే ఇంత రాత్రివేళ రాజకుమారిని, యీ స్థితిలో మా వాకిట చూడటం యిదే ప్రథమం. అందుకే అయోమయంలో పడిపోయేను. అసలా దొరక్క ఆశ్చర్యాన్ని ఆశ్రయించేను. కనుకనే 'ఏవమ్మా రాజకుమారి అలావున్నావ్' అనడగలేక పోయేను; 'లోపలకు రామ్మా' అని పిలవలేక పోయేను!

"వదినగారు లేరా అన్నయ్యగారూ" - రెండు పీలికలైన పవిటచెంగును భుజాలమీదకులాక్కుంటూ అంది రాజకుమారి.

"ఆ...ఆ...వుంది లోపలికి రామ్మా!"

రాజకుమారి లోపలికొచ్చినా భయం భయంగా బయటకు చూస్తూనే వుంది. ఎవరో తరుముకొస్తు న్నట్లు బెదిరిపోతూంది.

నేను తలుపులు చేరవేసి గడియపెట్టాను.

రాజకుమారి కొద్దిగా కుదుటబడ్డట్టే కనిపించింది.

ఈలోగా శమంతకు మెళుకువ వచ్చినట్లుంది. "ఎవరూ" అంటూ బయటకొచ్చింది. ఎదురుగా రాజకుమారినిచూసి క్షణం బిత్తరపోయి మరుక్షణం కంగారుగా -

"నువ్వా వదినా ఏమైందీ?" అంది.

రాజకుమారిని శమంతలో తల్లి కనిపించిందో, తనను చేరదీసి లాలించి బుజ్జగిస్తుందనుకున్న దైవమే కనిపించిందో. భోరున ఏడుస్తూ పరుగున వెళ్ళి శమంతను కావిలించుకుంది.

'నేను బ్రతకను వదినా నేను బ్రతకను!"

'వూరుకో వదినా వూరుకో...అసలేమైందీ... మళ్ళీ మీ ఆయన చేయిచేసుకున్నాడా?'

ఏమిటి శమ నువ్వనేది ... ఆ అమ్మాయి వంటిమీది దెబ్బలన్నీ..."

"వాళ్లాయన పుణ్యం కట్టుకున్నవేనండీ."

"నో! అతడిలాటి పని చేయడు శమ! నా కతడు రోజూ కన్పిస్తూనే వుంటాడు అతన్లో రోజూ మంచితనమే కనిపిస్తుంటుంది."

'అయ్యో ఆ మంచితనం పగటివరకే పరి మితం అండీ ' ప్రొద్దుగూకేసరికి అతడి గొంతు లోకి సారా దిగుతుంది. అతడిలోకి రాక్షసుడు ప్రవేశిస్తాడు. అంతలేని కండలున్న మనిషి చీకటి ముసిరేక, సముద్రంమీది తెప్పలా, తెప్పలోని బస్తాలా వూగుతూ తూగుతూ ఇల్లు చేరతాడు చేరిం దగ్గర్నుండీ మొదలెడతాడు — రాక్షస కృత్యాలు నృత్యాలూ!"

"ఏవమ్మా! నిజమేనా యిది" అన్నట్టు రాజ కుమారిని చూసేను.

"నిజమే అన్నయ్యగారూ" అన్నట్టు జాలినిండిన కళ్ళతో, కన్నీళ్ళు నిండిన ముఖంతో తల వూపింది రాజకుమారి.

మొగాడ! నేను మంచివాడననుకునేవాడు, రాజ కుమారికి తగిన యువరాజు కాకపోగా పచ్చినెత్తురు తాగే రాక్షసుడు! ఇది నిజం! ఈ నిజం నాకు గిట్టని కొత్తిమీరాకు వాసనేస్తుంది! అయినా భరించక తప్పదు!!

శమంత లేచి బర్నాల్ తెచ్చిచ్చింది. రాజ కుమారి మోకాళ్లమీద తల ఆనించుక్కూచుని పాదాలకు మందు రాచుకుంటూ అంది —

"ఇన్ని దెబ్బలు కొట్టి యిలా చిత్రహింస పెట్టే బదులు ఒక్కసారే చంపరన్నా చంపరు!"— రాజకుమారి మళ్లా ఏడ్చేసింది.

"వూరుకో ఒదినా! ఒళ్లు తెలీని వాడు చేసిం దానికి అలా బాధపడితే యెలా! వూరుకో. అస లందుకే నీకు చెప్పింది. అతడు తాగున్నప్పుడు నువ్వేం యెదురు చెప్పొద్దని "

రాజకుమారి జాలిగా తలెత్తింది.

'ఆయనేం చేసినా నోరుమూసుకుని పడుండక నేనేం అన్నానుఒదినా ఆమధ్య ఆయనొస్తాడుగదా అని వీధి తలుపులు తీసివుంచేనా.తీరా వచ్చి 'ఓట్ వీధి తలుపులు తీసి పెట్టావా! ఎవరికోసం ఎదురు చూస్తున్నావే చెప్పు చెప్పు' అంటూ చావగొట్టేడు. అది జ్ఞాపకముంచి యివాళ తలుపులు గడియ వేసు కుని పడుకున్నాను. అదీ తప్పే అయింది. ఆయన వచ్చీ రావటంతోనే తలుపుల్ని ఎగిరి తన్నేరు. నేను తలుపులు తీసి తీయగనే నా జుట్టుపట్టుకుని వంచి దబ దబ గుద్దుతూ 'లోపల ఏం భాగోతం సాగిస్తున్నావే తలుపులు తీయటానికి యింత ఆలస్యం చేశావ్" అంటూ మొహం వాచేలా చీవాట్లు పెట్టేరు ఒళ్లు వాచేలా దెబ్బలు కొట్టేరు "

రాజకుమారి గొంతు దుఃఖంతో పూడుకు పోయింది. దిగమింగి కళ్ళు తుడుచుకుని నోరు మెదిపింది.

"అసలు నా బాధదికాదు ఒదినా ఏ రోజు కారోజు సంపాయించిందా పాడు సారాకు ధారపోస్తారు. నా చేతికి చిల్లిగవ్వ యివ్వరు. కాని తిండివేళ కొచ్చేసరికి నాలుగు కూరలూ అయిదు పచ్చళ్ళూ కావాలి. నే నెక్కడ్నుండి తేను?...ఇవాళ్ళకి వాళ అన్నంలోకి సరైన కూర లేదని అన్నం ముందు కూర్చున్నవారల్లా యింతెత్తున లేచారు.'పగలంతా కష్టపడి సంపాయించి కొచ్చేవాడికి పచ్చడి మెతుకు పెడతావా" అంటూ కంచం యెత్తి నానెత్తిని కొట్టేరు!

'నేను వూరుకోలేక సంపాయించింది తాగటా నికి సరిపోతున్నప్పుడు తినటానికి ఎక్కడ్నుం డొస్తుంది. మీరు తాగుడు మానేసి నా చేతికి పైసా యివ్వరు! ఎందుకొచ్చిన గోల యిసంతా. నాకు ఏవన్నా పని చూసిపెడితే నేను కూడా సంపాయిస్తాను'అన్నాను!

'ఇదిగోదినా నా కష్టం! నేనీ మాట అన్నానో ఆయన పెట్టినవే అరచేతి ఏహంచం తోలుబెల్టు తీసి కొరడాలా యిలిపిస్తూ "ఏవే నువ్వు సంపా యిస్తావా" అంటూ యీ చేతిమీదా, సంపాయించి నాకు పెడ్తావా అంటూ యీ వీపుమీదా, ఎలా సంపాయిస్తావే చూపెకట్టి సంపాయిస్తావా లేకా నీ ముఖం, శరీరం అమ్మి సంపాయిస్తావా...ఎలా సంపాయిస్తావో చెప్పవే అంటూ అక్కడాఇక్కడా అని తేడా లేకుండా ఒళ్ళంతా వచ్చి పుండయ్యేలా చావబాదేరు ఒదినా! అంతకీ ఆయన కసి తీరక (రాజకుమారి కళ్ల నీళ్లు పెంగ్రొంటున్నై) అసలు నీకు నీ అందాన్ని చూసుకుని మిడిసిపడటం ఎక్కు-వైందే. వుండు నీ పనిచెప్తాను. ఆ జుట్టుకాస్త కత్తిరించి పారేస్తాను అంటూ కత్తికోసమే మో వంటింట్లో కెళ్ళారు.

నేను ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని నీ దగ్గరకు పరుగెత్తుకొచ్చాను వదినా! రోజురోజుకి పెరుగు తున్న యీ బాధలు చూస్తుంటే నాకింక బ్రతకాలని కూడా అన్పించటంలేదు!" రాజకుమారి కళ్ళు, ముక్కు తుడుచుకుంది.

"ఛ ఛ అవేం మాటలు! కష్టాలొచ్చినప్పుడు ధైర్యంగా వుండాలిగాని అలా బెంబేలెత్తిపోతే ఎలా?"

రైట్! ధైర్యం గురించి శమంతే చెప్పాలి!

"ఇక ఒకటే ధైర్యం వదినా...ఎప్పటికన్నా ఆ దేవుడే నన్ను కాపాడుతాడన్నదే ధైర్యం!'

[దేవుడుట దేవుడు... ఒరే భగవాన్లూ! పాల కడలి మీదున్నావో పల్లకిలో తిరుగుతున్నావో కాస్త తీరిక చేసుకుని రాజకుమారిని చూడరా! మా దేశంలో పుట్టిందిరా. ఆడదిగా పుట్టిందిరా. అంచేత ఆమెకు సంపాయిస్తాను అనేందుకే హక్కు లేదట్రా! మొగుడు వెధవైనప్పుడు తాను సంపా యించి పీకలమొయ్యా మేపుతాననటం తప్పట్రా! ఆడది 'ఎలా సంపాదించినా' 'అలా' సంపా యించినట్టే లెఖ్ఖట్రా! ఆమె సంపాదిస్తాను అని నోటా పల్కా అన్నందుకు అన్ని దెబ్బలు తినాల్ట్రా! చూడరా ఆ దెబ్బల్ని అందులో యే ఒక్కదెబ్బ నీ బండి గుర్రానికి తగిలినా యాభై అరవైమైళ్ళు పరుగెత్తి మరీ ఆపేదిరా, ఆ దెబ్బల్లో ఏ ఒక్క దెబ్బైనా నీ క్యారమ్మానికైనా తగిలే ఆదెబ్బకొట్టిన వాణ్ని, వాడి వంశాన్ని పరశురాముడిలా వెంటపడి మరీ నాశనం చేస్తుందిరా.

రాజకుమారి అలాటి దెబ్బలు అన్నీ తినీ ఆ రాక్షసుణ్ణి యేమీచేయలేక నిన్ను శరణు జొచ్చిం దిరా. రేయ్ దేవుడూ! ఆడనంతాఎంకాదా నీ ఎంతానేరా రాజకుమారికూడా నీ బిడ్డేరా. ఆమెను రక్షించరా. రాక్షసుణ్ణి శిక్షించనవసరం లేదు. మనిషిగా మార్చరా. అదీ చేతగాకపోతే... రేయ్ దేవుడు... నీ పుణ్యానికి పాతకం గట్టా వేయించుకుంటావ్. అది కాస్త రాజకుమారికి పోయేరా ..తాగి శాశ్వతంగా సుఖంగా నిద్ర పోతుంది!

దేవుడనేవాడుంటే నా మాటలు వింటే రాజకుమారి మొగుడు రాక్షసుడు మూర్ఛలో అతి మంచివాడైపోయి పరుగుతుంటూ యింటికొచ్చిగుండెలనిండిన పశ్చాత్తాపంతోరాజ కుమారికాళ్లుపట్టుకునికళ్లనీళ్ళుపెట్టుకుని 'నన్నుక్షమిం చవా' అని వేడుకునేవాడు రాజకుమారి ఆనం దాతిరేకంతో రాక్షసుడి గుండెలమీద వాలిపోయేది. మరూ మేమూ 'శుభం' బోర్డు చూసేవాళ్ళం

కాని అలా జరగలేదు.దేవుడు నా మొరాలకించలేదు.

[రేయ్ భగవాన్లు నువ్వు మనిషవడు దాబువై (?) పోయావురా!]

రాక్షసుడు రాలేదు.
రాజకుమారి దుఃఖం కట్టలేదు.
మా ఆవిడ ఓదార్చటం మానలేదు.
నే చూస్తూ కూచోక తప్పలేదు.

ఉన్నట్టుండి మా తలుపులు యే కాషియస్ క్లేలాటి వాడో గుద్దినట్లు గడగడలాడినై.

'మేష్టారూ...మేష్టారూ'

తలుపవతలి గొంతును తలుపివతలి రాజకుమారి పసిగట్టేసింది. కూచునున్నదల్లా ఒక్క వుదుటన లేచి "ఎవరండి ఆయనొచ్చినట్లున్నాడు" అన్నది భయం భయంగా.

నేను చురుగ్గా లేచేను. రాజకుమారిని హడావుడిగా అవతల గదిలోకి పంపి తలుపు లేసేను.

'ఇహ రారా రాస్కెల్ నీ పని చెప్తాను'-రెండడుగులు ముందుకేశాను.

దొంగ చేతికి బేడీలు వేసి గొలుసు చేతపుచ్చుకున్న పోలీసు వాడిలా శమంత నా చేయిపుచ్చుకుని నన్ను ముందుకు పోనివ్వకుండా వెనక్కులాగింది.

ఆగేను. రెండు కళ్ళతో ఒకటే ప్రశ్నవేశాను-

"ఏమిటి?'

'ఏమిటి మీరు చేస్తున్నపని? ఆ అమ్మాయిని లోపలపెట్టి తాళంవేసి. మీరు బయటకెళ్ళి అతడితో దెబ్బలాడుతారా?"

'మరి చూస్తూ చూస్తూ ఆ అమాయకురాల్ని ఆ రాక్షసుని ఒళ్ళో పడేయమంటావా?'

'ఎవరి సొమ్ము వారికి అప్పగించటంలో తప్పులేదు'

ఇంతసేపూ రాజకుమారిని ఆప్యాయంగా నిమురుతూ కొండంత సానుభూతికనబరుస్తూ కోనంత ధైర్యాన్ని చెబుతూ అమృతమూర్తిగా కనిపించిన శమంత . యీ రెండు నిముషాల్లో ... స్వార్థ స్వాతంత్ర్యపు నియంత అయి కూర్చుంది!

'శమీ! పెరటిలోని మొక్కలకి - అవీ నువ్వు నాటినవి గావు - ఆ మొక్కలకి పదిహేను కంచెలు వేసి పశువుల బారినుండి కాపాడుకుంటున్నావే ఓ పిచ్చంగా చూస్తే ఆ పశువుల నోళ్లు కొట్టున్నావే. అంతే ఏక్షణం. నీ పూలమొక్కలకు కల్పించినంత రక్షణ ఒక నిండు ప్రాణానికి. పూలకంటె విలువైన ప్రాణానికి యిచ్చి ఓ రాక్షసుడి నోరుకొట్టడం తప్పంటావా?"

"తప్పొప్పుల ప్రసక్తే లేదిక్కడ. ఆలుమగల తగాదాల్లో తలదూర్చడం..."

"అయ్యో శమీ! ఇది ఆలుమగల తగాదాకాదు ... ఓ క్రూరుడైన రాక్షసుడికి. అతడి కాలిగోటి బలమైనా లేని సామాన్య స్త్రీకి మధ్య జరుగుతున్న పోరాటం. బజార్లో బలిసిన కుక్క ఒక్కచిక్కిన కుక్కపైన పడిపీకుతుంటే బలిసిన కుక్కను తరిమి కొట్టడం యెంత న్యాయమో యీ తగాదాలో తల దూర్చడం అంతే న్యాయం."

బయట తలుపులు. పత్రికాఫీసులోని అచ్చు యంత్రంలా దడదడ మోగినై.

'వస్తున్నా నుండండి!'-వాకిటికేసి నడిచేను

"ఏవండీ నా కేదో భయంగా వుందండీ"

"చూశావా. శృతి మించిన స్వార్థం పెంచుకున్నందువల్ల యెల్లా మితిమించి భయపడిపోతున్నావో! దోన్ట్వర్రీ నథింగ్ విల్ హేపెన్!'

నేను వెళ్ళి తలుపు తీసేను.

నన్ను చూసి రాక్షసుడు రెండడుగులు వెనక్కేసేడు. జేబులోని కర్చీఫ్తీసి నోటికడ్డం పెట్టుకొని "నమస్కారం మేష్టారూ. మా ఆడాళ్లుగాని యిటొచ్చేరేమోనని..." వినయంగా అన్నాడు.

[రేయ్ దొంగరాస్కెల్. ఆ వినయమేరా నన్ను మోసగించింది. ఆ వినయమేరా నిన్ను మంచివాడనిపించింది.]

'మీ మిసెస్సా? ఇక్కడా లేదండీ ఆయిన యింత రాత్రివేళ ఎక్కడికెళ్లుంటుంది?'

'ఎక్కడ దచ్చిందోనండీ. ఇంట్లోకెళ్ళి బయటకొచ్చేసరికి మాయమైంది. ఒక్క క్షణం వుండి వుంటే తగిన బుద్ధిచెప్పివుండే వాణ్ణి'


రాక్షసుడు దార్లోకొస్తున్నాడు. తాపీగా కూచోబెట్టి దెబ్బకొట్టాలి. 'నేను బయట వసారాలో కుర్చీలో కూర్చుని వచ్చికూచోండి' అన్నాను అతడికి కుర్చీ చూపుతూ.

రాక్షసుడు కూచున్నాడు

"చూడండి ఒకరికి బుద్ధిచెప్పేముందు అసలది మనకుందో లేదో చూసుకోవాలి"

'ఏమిటి మీరనేది"

"బుద్ధి చెప్పించుకోవాల్సింది మీరు. చెప్పవలసింది మీ భార్య అంటున్నాను. మీరు సంపా



డించింది సతీవియోగ పరచలేనప్పుడు నేను సంపాయిస్తాను అనగలిగిన మీ భార్యకు ఎంతో మంచిబుద్ధి వుందంటున్నాను అంత మంచిబుద్ధిగల భార్యను తప్పతాగి హింసించటం వలన మీ బుద్ధిలేమి వెల్లడవుతుందని చెప్తున్నాను."

'ఓ అదిక్కడికొచ్చి హరికథంతా చెప్పిందన్న మాట. పంపించెయ్యండి మేష్టారూ-దాన్ని బయటకు పంపించండి. ఇంటింటా ఇంటి భాగోతం చెప్పుకుంటున్న దాన్ని-సరికి పోగుబెడ్తాను."

'చూడు మిష్టర్. పెళ్ళామంటే డబ్బుపెట్టి కొనుక్కున్నే సారాసీసా కాదు. తాగినంత తాగి పారేయటానికి. సీసా బద్దలుగొట్టటానికి ఆ అమ్మాయి మెళ్ళో తాళికట్టినంత మాత్రాన ఆమె గొంతుకి వురిబిగించే హక్కు సంపాయించావనుకోకు. పెళ్ళి చేసుకున్నది నవ్ సుఖపడి ఆమెని సుఖపెట్టేందుకు అంతే"

రాక్షసుడు ఓహ్హోహ్హో అంటూ పెద్దగానవ్వేడు. నవ్వాపుకుంటూ—'సుఖం! సుఖం పుట్టిల్లు మీకు తెలిదా మాష్టారూ-దుఃఖం. బాధ! అందుకే మా గురువన్నాడు 'బాధే సౌఖ్యమనే భావనరానీవోయ్" అని.

నాకు చిరాకేసింది ఈ మధ్య చిటికెడు మందు కొట్టిన ప్రతి చిట్టెలుకా యిదే పోజు.

"ఆగు బ్రదర్ ఆగు. తప్పతాగిన ప్రతివాడూ దేవదాసు కాలేడు పూజలు చేసే ప్రతివ్యక్తి రామదాసు కాలేడు!"

"ఇంతలా బోధ చేస్తున్న మీరు కూడా కబీర్దాస్ కాలేరు బ్రదర్!"

వంగదీసి గుద్దినట్లైంది నాకు. రాక్షసి వెధవ ఎంత బలంగా అవమానించేడు! కోపం వచ్చింది. పట్టలేక రాక్షసుడి చొక్కా పట్టుకున్నాను

'రేయ్ తా గు బో తు వె ధ వా నోరుగాని కొవ్వెందా?"

'తర్వాత నువ్వే చూసుకుందువుగాని ముందు నా పెళ్లాన్ని పంపెయ్!' రాక్షసుడు నాచేతిని విదిలించి కొట్టేడు.

ఇక అట్టేసేపు అక్కడుండటం అవమానానికి పట్టం గట్టటమే ననిపించింది. ఛ ఛ అనుకుంటూ యింట్లోకెళ్తూ రాక్షసుడితో—

'నువ్ ఏడ్పి గీ పెట్టినాసరే. నీ నిషా దిగేదాక నీ భార్యను - కాదు.నా చెల్లెల్ని పంపేది లేదు. యేం చేసుకుంటావో చేసుకో పో!" అని తలుపేసుకున్నాను.

రాక్షసుడు చేసేదిలేక మూసిన తలుపు దగ్గర సుప్రభాతాల్ని స్తోత్రం చేస్తున్నట్లు బండబూతులు తిట్తున్నాడు. వాడి నోట్లో నానుతున్నది నా పేరూ. రాజకుమారి పేరూను. ఆ తిట్లు వింటుంటే యెంతటి నేరమైనా చెయ్యాలనిపిస్తోంది. కాని సహనం వహిస్తున్నాను.

వినివిని రాజకుమారి బాధగా లేచింది- నన్ను వెళ్ళనివ్వండి అన్నయ్యగారూ. నాకు రోజూ వున్న గోలేగాయిది మధ్య మీకు తిట్లుతినడం ఎందుకూ!"

"మరేం ఫరవాలేదు కూచోమ్మా ఇప్పుడుగనుక బయటకెళ్తే అతగాడు మరీ రెచ్చిపోతాడేగాని చల్లబడడు!"

రాజకుమారి కూచుంది.

"అయితే నువ్ రావన్నమాట. సరే అక్కడే వుండు. ఎన్నాళ్ళుంటావో చూస్తాను!"- బయటనుండి రాక్షసుడు.

నిజానికి ఇదే ధైర్యం మగవాడు ఆడదాన్ని అంత చులకనగా చూసేలా చేస్తోంది ఇదే స్త్రీకి తనం అనేది మగవాడికి బానిస ననుకునేలా చూస్తోంది

రాజకుమారి మళ్ళీ లేచింది 'నన్నుపోనివ్వండంటూ.

బలవంతంగా ఆపేను.

రాక్షసుడు అరచిఅరచి వెళ్ళిపోయినట్లున్నాడు.

నిశ్శబ్దాన్ని తరుముతూ అన్నాను- "నిజంగా ఈ గొడవ నీకు ప్రతిరోజూ వుంటుందా చెల్లెమ్మా!"

'ఇంతకంటె కొంచెం తక్కువగా వుంటుందన్నయ్యగారూ".

'ఇన్నాళ్లుగా యిక్కడికి కొస్తూపోతూ వున్నావ్. ఒక్కసారైనా నాతో అన్లేదేమ్మా! శమీకూడా నాతో చెప్పలేదు!"

'నాకుమాత్రం తెలిసిందెప్పుడు నిన్నేగా! నిన్న మీరు కాంప్ వెళ్ళినతర్వాత యేం తోచక పోతే వీళ్ళింటికెళ్ళాను. అప్పుడే చూసేను అతగాడు పెట్టే బాధలూ... ఈమె పడేబాధలూ. ఆ కొంత

నాకు తెలిశాక అంతా చెప్పింది వదిన."

"నిజమే అన్నయ్యగారూ! ఇవేమీ చెప్పుకుని గర్వపడే విషయాలు కావుగనక చెప్పలేదు"

'అవుననుకో... కాని చెల్లెమ్మా నేనోమాట చెప్తాను వింటావా?"

'చెప్పండి అన్నయ్యగారూ"

"చూడమ్మా! వెలుగొస్తుం దన్న ఆశతో చీకటిని భరించటం సులువేగాని వెలుగ్గ్రుపస క్తి లేకుండా కలకాలం చీకట్లోనే జీవించాలంటే ఎంతో కష్టం. అసలు అది అంత తెలివైనపని కాదుగూడా. రాక్షసుడైన నీ భర్తని చూస్తుంటే అతడు నీకు కటిక చీకటి తప్ప ఏందు వెన్నెల ప్రసాదించేలా లేడు. కనుక ఎల్లకాలం నువ్వు కష్టాల పీడన కాపురం చేయటం ..."

"పొరబడ్డారు అన్నయ్యగారూ! ఆయనకు నేనంటే వల్లమాలిన ప్రేమ! ఎప్పొచ్చి తప్పతాగిన నాడే నన్నిన్ని తిప్పలు పెడ్తారు"

"నిజమేనమ్మా! తప్పతాగిననాడే అతడు రాక్షసౌతాడు, కాని ఆ రోజు జీతాల్రోజులా నెలకో సారి రాకుండా అప్పుల్రోజులా ప్రతిరోజూవస్తూందే తల్లి!"

'ఎంత ప్రతిరోజూ దెబ్బలు తిన్నా గాయపడకుండే యీ శరీరమే అన్నయ్యగారూ! మనసు విరిగితే యెప్పుడో గుక్కెడు విషం మింగివుండేదాన్ని!'

నిజంగా యీ పెళ్ళాలకీ రాజకీయ నాయకులకీ అట్టే తేడా లేదు మాష్టారూ! ఓ ప్రక్కన ప్రజలంతా కలిసి నువ్వు మా కొద్దురా చిట్టితండ్రీ పదవి దిగి పారిపో' అని గోలచేస్తున్నా వినకుండా 'మీరు తిట్టినా కొట్టినా నేనే మీకు నాయకుణ్ణి అంటారు రాజకీయ నాయకులు.

అలాగే మొగుడుగాడు మొసలిగాడిలా నరక యాతన పెట్టినా "ఆయనే నా దైవం. యీ యుగంలో మొసలి అవతారం యెత్తారు అంతే'అని మొక్కుతారీ అమాయకపు పెళ్ళాలు.

పైగా వాడు పెట్టే బాధలకి శరీరమేగాని మనసు గాయపడదట!

నాకు అసలు తల్లో పేలు యెలా పుడ్తాయో మొట్టమొదటి 'ఆడం' పేను, ఈవ్' పేను ఎవరి తల్లో ఎలా పుట్టాయో అన్నది ఎన్నటికీ అర్థంకాని విషయం.

దీనికితోడు మనిషి (శరీరం) వేరూ, మనసు వేరూనా, లేకపోతే రెండూ ఒకటేనా అన్న విషయం కూడా తేలకుండా వుంది.

రాజకుమారిలాటివారు మనిషి వేరూ మనసు వేరూ అంటారు. నిజవేనేమో! లేకపోతే యీ లోకంలో సామాన్యుడు రెక్కలు ముక్కలుగా చేసుకున్నా డొక్కలు నిండక, నిండలేక చర్మం వెనుక మాంసం హరించుకుపోయి, రక్తం మురుగు కాలవలా ప్రవహిస్తున్నప్పటికీ ... ఏ ఏండ్రీకో! తాగి ఆ దుర్భర జీవితాన్నుంచిదూరంగా పోకుండా రోజులు గడుపుతున్నాడంటే యెందుకు? పెంటకుప్ప జీవితంకూడా అతనికి యేదో తృప్తి నివ్వబట్టేగా! అంటే శరీరానికి సంబంధంలేకుండా మనసు మనిషిని బ్రతకమని నచ్చచెప్తుందన్న మాట!

అలా అయితే మనిషి మనసు వేరై తేరాక్షసుడు చితక తంతున్నప్పుడు రాజకుమారి వాటన్నిటినీ సహించి "నాధా నీ దెబ్బలు పూల బాణాలు ... కమాన్ లెటజ్ ట్విస్ట్' అనాలిగదా...మరి రాజకుమారి అనలేదేం? కుళ్ళి కుళ్ళి ఏడ్చిందేం? అప్పుడప్పుడు కసిగా, విరక్తిగా తిట్టిందేం!తిట్టుకుందేం!

'అన్నయ్యగారూ"

"ఏవండోయ్!"

"అన్నయ్యగారూ"

"ఊఁ"

"ఎల్లాగైనా ఆయనచేత తాగుడు మానిపించ గలిగారంటే మీరు నా కన్నీటిని శాశ్వతంగా తుడిచి వేసినట్లే లెఖ్ఖ!"

"తాగుడు మాన్పించేందుకు మందులేమున్నాయమ్మా. అతనంతనతడు మానాల్సిందేగాని!"

మా ఆవిడ అపోజిషన్ లీడర్లా లేచింది 'అతనంతనతడు అలవాటయిందాన్నెలా మానగలరు సిగరెట్లు మీఅంతట మీరే మానేరా?"

"నువ్వు వండిరాణివి గనుక నన్ను భయపెట్టి మాన్పించ గలిగావ్. ఆ పని గంగగోవులాటి మా చెల్లెలు చేతనెలా అవుతుంది."

రాజకుమారి స్వచ్ఛంగా నవ్వింది. కమంత వెక్కిరించింది.నన్ను.

నేను యేదో అనబోయేంతలో రాజకుమారి అందుకుంది.

"మందులతో అవుతుందని కాదు అన్నయ్యగారూ. వూర్లో చెపుతోనో ముక్కులోనో యేదో పసరుపిండి తాయెత్తు కడతారుట అదిగనక చేయిస్తే మళ్ళీ జన్మలో తాగరట చాకలి కిష్టాయ్ చెప్పాడు"

"ఏవిటమ్మా నీ పిచ్చి! మంత్రాలకు మంత్రి హృదయాలు కరుగుతాయా, యంత్రాలకు అలవాట్లు మారుతాయా!"

మా ఆవిడ కోప్పడింది - 'ఏమిటా ఎగతాళి! మాంత్రికుల్తో పని. ఇప్పుడు మీరేమనుకున్నా వాళ్ళకిట్టే తెలుస్తుంది. కోపమొస్తే యేదోచేస్తారు తర్వాత యేళ్ళలేక చావాలి. ముందు అపరాధం అనుకుని లెంపలేసుకోండి!"

నేను భయపడలేదుగాని నాగుండే కొద్దిగా వేగం పుంజుకుంది. అయినా ఆందోళన కన్పించనివ్వకుండా "ఫో ఫో వోయ్" అన్నట్లు నవ్వేస్తూ మనసులోనే లెంపలేసుకున్నాను - 'అరే బాబులూ పొరపాటై పోయింది నా జోలికి రావొద్దూ" అని. (ఇవాళ దేవుడంటే నమ్మకం లేదు అనే వాళ్ళంతా యిలానే చేస్తున్నారటగా?)

"అదికాదు అన్నయ్యగారూ. మన ప్రయత్నం మనం చేస్తే జరిగితే మంచే జరుగుతుందిగాని చెడు జరగదుగదా. అయినా యే పుట్టలో యే పాముందో...యేమంటావ్ వదినా."

"అంతేగా వదినా!"-మా ఆవిడ ఓటు.

ఇహ వీళ్ల మాటను దాటెయ్యటం యే మగాడి వల్లా కాదు. అందుకే ఒప్పేసుకున్నాను.

'అలాగే వెళ్ళొచ్చుగాని చెల్లెమ్మా... మరి మీ ఆయన వస్తాడా అని!"

"అయ్యో! యెంతో బుద్ధిగా వస్తారన్నయ్యా! రాత్రిళ్ళేగాని తెల్లవారితే అంత మంచిమనిషి మరొకరుంటారా?"

'అయితే సరే. రేపు ఆదివారమేగా రేపే వెళ్దాం అడ్రసదీ రాసివ్వు!"

* * *

"ఏదండీ...ఏవండోయ్ ... అవతల ఆయన ప్రయాణానికి సిద్ధమై కూచుంటే మీరింకా నిద్ర మంచం వదల్లేమండీ. లేవండీ.."

నేను బద్ధకంగా లేచి కూచున్నాను. "ఎలా వదుల్తానోయ్ యీ మంచాన్ని...అసలే మీనాన్న యిచ్చిందైతేను."

"తెల్లవారిందీ. మానాన్న నాడిపోతుకుందుకు. ముందు మీరు త్వరగా తెమలండి!"

ఇంతలోనే రాజకుమారికూడావచ్చింది. ప్రొద్దుటే శుద్ధిగా పూజాగీజా ముగించినట్లుంది శుచిగా కన్పిస్తూంది ముఖం సంతోషంతో వెలుగుతూంది. ఎప్పుడో మంచి జరుగుతుందన్న ఆశ...మనిషిని ఎంత సంతోష పెడ్తుందీ! !

'ఆయన రెడీ అన్నయ్యగారూ!"

అరగంటలో నేనూ రెడీ అయి బయటకొచ్చేను. రాక్షసుడు వరండాలో నాటకాల్లో ధర్మరాజులా కూచుని వున్నాడు. నన్ను చూడగానే నవ్వలేక నవ్వుతూ బాగ్ పుచ్చుకుని లేచాడు.

మా ఆవిడకు రాజకుమారికి చెప్పి యిద్దరం బయల్దేరాం.

ఆవూరు చేరేసరికి పదైంది. అడ్రస్ ప్రకారం పోలీస్ స్టేషన్ దగ్గర కెళ్ళాం. పక్క సందుగుండా స్టేషన్ వెనక బజార్న పడ్డాం. ముందు గాంధీ బొమ్మ. గాంధీ బొమ్మ ముందు ఓపెన్ సారా దుకాణం వున్నై.

రాక్షసుడికేసి చూశాను.

నేను జాంగ్రీల వళ్ళెంకేసి చూసినట్టు సారా దుకాణం కేసి చూస్తున్నాడు.

చేయిపట్టుకుని గబగబ నడిపించేను. పది గజాలు నడిచేసరికి...పట్టపగలు. ఓ మేడ తాలూకు వాకిట్లో నలుగురైదుగురుఆడవాళ్లు చౌకబారు పెర్లిన్ చీరల్లో, జారుతున్న యవ్వనాన్ని వెగటుగా ప్రదర్శిస్తూ 'ఎవరూ లేర్లే రండి" అన్నారు వెకిలిగా నవ్వుతూ నున్నుల్ని చూసి!

భేష్! రోడ్డుమీద పోలీస్ స్టేషన్. పోలీస్ స్టేషన్ వెనక సారాదుకాణం, బ్రోతల్‌హౌసూ! దేశంలో వున్న ఐకమత్యమంతా యిక్కడే ఉన్నట్టుంది గదూ మాష్టారూ!

రాక్షసుడు, నేనూ నవ్వుకుంటూ పోస్టాఫీసు దగ్గరకెళ్ళి కూనయ్యపంతులు (మాంత్రికుడిపేరుట) గారింటికోసం దిక్కులు చూసేం. దొరకలే. దారిన పోయే దానయ్యనడిగేం. దానయ్య 'వాళ్ళనడగండి" అన్నాడు ఓ వైపునూపిస్తూ.

దానయ్య చూపినవైపే చూసేం. ఇద్దరు... ఒకడు ముసలివాడు, రెండోవాడు కాటోతున్న వాడు. బాచింపట్లు వేసుకుని ఇళ్ళనానుకుని ప్రవహిస్తున్న మురుక్కాలవ ఒడ్డున, రోడ్డుకు పక్కగ కూచుని వున్నారు. ఇద్దరి ముఖాలకి ఇంతింత కుంకుమబొట్లు వున్నై. ఇద్దరిముందు ముగ్గులు,

ముగ్గుమీద ఎర్రగుడ్డలు, గుడ్డలపైన తాళపత్రాలు, రెండు దబ్బలాలు, పసుపుతాడు రాగిరేకులు విభూది పళ్లు ఎక్స్ట్రా ఎక్స్ట్రా వున్నై. ఇద్దర్లో ఒకడు, ముసలివాడు కాని వాడు, కళ్లుమూసుకుని ధ్యాన నిష్టలో మునిగివున్నాడు. రెండోవాడు వేలుమందం చుట్ట కాలుస్తున్నాడు.

తపస్సు చేసుకుంటున్నవాడ్ని కదిలివ్వడం ఎందుకులే అని మేమిద్దరం వెళ్ళి ముసలివాడిని "ఏవండీ కూనయ్యపంతులుగారెక్కడుంటారండీ!" అనడిగేం.

ముసలివాడు గౌరవపూర్వకంగా చుట్ట ఆర్పి. పక్కన పెట్టుకుని "కూనయ్యపంతులా... వాడు నా శిష్యుడేలెండి. తమకేం కావాలి" అన్నాడు.

అయితే వీడూ మాంత్రికుడేనన్నమాట...నేను ఏం కావాలో చెప్పబోయేంతలో పక్కనే తపోనిష్టలో వున్నవాడు లేచివచ్చాడు.

'ఏరా ముసలినక్కా... నేను నీకు శిష్యుణ్ని టరా... నా బేరాలన్నీ నువ్ కాజేస్తావ్రటా. చూడు విన్నేం చేస్తానో"- అన్నాడు. కాని యేమీ చేయకుండానే మాకేసి తిరిగి "కూనయ్యపంతులంటే నేనేనండి రండి" అన్నాడు.

పాపం ముసలి మాంత్రికుడు బిక్క చచ్చిపోయేడు. కూనయ్యపంతులు కళ్ళతో చెరుగుతున్న నిప్పుల్తో. ఆరిపోయిన చుట్ట వెలిగించుకుని ఎటో చూడసాగేడు.

మేమిద్దరం కూనయ్య పంతుల్ని అనుసరించేం. కూనయ్యపంతులు తనచోట్లో కూచుని ఒక న్యూస్ పేపర్ తీసిచ్చి అది పర్చుకు కూచోమన్నాడు మమ్మల్ని.

రోడ్డుమీద, యీ తుప్పుపట్టిన ఇనప స్తంభంగాడి ముందు కూచునేందుకు నాక్కాస్త సిగ్గనిపించింది. అయినా యిది మనవూరు కాదుకదా అని కూచున్నాను. రాక్షసుడు కూచున్నాడు. నేను గొంతు సవరించుకున్నాను.

'ఏమీలేదు గురూగారూ! ఈయన మా బావగారు. దాగా మద్యపానానికి అలవాటుపడ్డారు. అది మాన్పించాలనీ..."

కూనయ్య పంతులు "ఓహో అలాగా" అని మీనమేషాలు లెక్కించి "కాలం కాని కాలం ఇది. అబ్బాయి ముఖం చూస్తుంటే అలవాటు బాగా ముదిరినట్లుంది. దీన్ని మార్చాలంటే బాగా కష్టపడాలి మరి!" అన్నాడు.

అని, రాక్షసుడ్ని కళ్ళు పెద్దవి చేయమన్నాడు. కళ్ళలోకి చూశాడు. నోరు తెరిపించాడు - నాలుక చూశాడు. పక్కనేవున్న గరికపోచ తీసి రాక్షసుడి ముక్కుల్లో గిరగిరా తిప్పాడు. రాక్షసుడు ఆపుకోలేక హాచ్ హాచ్' అని తుమ్మసాగేడు

కూనయ్యపంతులు అన్నీలెక్కేసి పదహారు అనుకుని యిక ఆగినట్లైనా అన్నాడు.

రాక్షసుడు ముక్కు. కళ్లు తుడుచుకుంటూ ఆ' అన్నాడు.

"హమ్మయ్య! వీరికి దేవీకృపవల్ల తప్పక నయమవుతుందండీ ..అయితే .."

'చెప్పండి."

"దేవీ ఉపాసన చేయాలి. రక్షరేఖ వేయాలి. వీరికి తాయెత్తుకట్టాలి. ప్రతిరోజూ కాళికాదేవికి హోలీపండుగలా చేయాలి. ఇవన్నీ మీరేంచెయ్యక్కర్లేదు- నేనే చేస్తాను. అయితే ఖర్చుమాత్రం..."

"ఎంతవుతుంది?"

"ఎంతోకాదు. దేవీకృపవల్ల... నూటపదహారు రూపాయలు మాత్రం!"

నేనదిరిపడ్డాను ఇంటిదగ్గర రాజకుమారి చెప్పిన దాన్నిబట్టి వీడిరేటు అయిదో పదో వుంటుందనుకున్నాను. ఇక్కడికొచ్చి చెత్తకుండీపక్కన వీణ్ణి చూశాక ఒకటి రెండుకంటే యెక్కువ అడగలేడనుకున్నాను. కాని రాస్కెల్...మా పేంట్లూ, షర్టులూ చూసి ..

"చాలా ఎక్కువ అడిగారు గురూగారూ! మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అయిదు రూపాయలకు మించి యిచ్చుకోలేం!"

"అలా అనకండి. చాలా శ్రమపడాలి."

"పదే శ్రమంతా పడండి? మేమిచ్చుకో గలిగింది యిస్తాం. మీరు కాదంటే యేంచేస్తాం ఆ ముసలాయన్దగ్గరకే వెళ్తాం"

ముసలి మాంత్రికుడు ఇదే సందనుకుని రండి రండి అని కళ్ళతోనే పిలుస్తున్నాడు.

కూనయ్యపంతులు ముసలాడ్ని తీక్షణంగాచూసి 'సరే కానివ్వండి దేవీకృప" అన్నాడు.

తర్వాత ముగ్గువేసి ముగ్గులో రాక్షసుణ్ణి కూచోబెట్టాడు. నొసటన కుంకుమ బొట్టుపెట్టాడు. తన మెళ్ళో రుద్రాక్షమాలతీసి రాక్షసుడి మెళ్ళోవేశాడు. కళ్లు మూసుకుని పెదాలు కదిలించి, పక్కనేఉన్న నాలుగు ఆకుల రసంపిండి రాక్షసుడి చెవులో పోశాడు. రాగిరేకుముక్క తీసుకుని దబ్బనంతో యేదో భాషలో (అడిగితే పాళీ భాషన్నాడు) చాలాసేపు యేదేదో రాసి రేకు గొట్టంలో పెట్టి రాక్షసుడి జబ్బకుకట్టి రాక్షసుడి చెవులో ఏదో చెప్పాడు.

రాక్షసుడి ముఖం మారింది!

కూనయ్యపంతులు మాత్రం విం పా ది గా, దార్నపోతున్న సోడాబండిని పిలిచి తానొక సోడా తాగి, ఇంకోసోడా తన దగ్గర గ్లాసులో పోయించి డబ్బులివ్వమన్నాడు. నేను డబ్బులిచ్చాను. పంతులు సోడా గ్లాసు పట్టుకుని ఏవో మంత్రాలు చదివి రాక్షసుడికిచ్చి ఒక్క గుక్క తాగమన్నాడు. రాక్షసుడు తాగేడు.

"ఎలా వుంది?"

"మామూలు సోడాలానే వుంది."

కూనయ్య పంతులు 'రైట్' అని గ్లాసు తీసుకుని తన దగ్గరున్న చిన్న వేరుముక్క వేసి మళ్ళీ మంత్రాలు చదివి రాక్షసుడికిచ్చి తాగి ఎలావుందో చెప్పమన్నాడు.

రాక్షసుడు తియ్యగా వుందన్నాడు.

"వెరీగుడ్. అంత్రం, మంత్రం రెండూ పన్చేస్తున్నాయన్నమాట. నేనుచెప్పింది గుర్తుందిగా జాగ్రత్త!"

రాక్షసుడు "అలాగే" అన్నాడు భక్తిగా.

నేను అయిదురూపాయల కాగితం కూనయ్య పంతులు ముందుంచి "మరి మేము సెలవుపుచ్చుకోవచ్చా" అనడగేను.

"పుచ్చుకోవచ్చు. సుగుణం యివేళ్టినుండే కన్పిస్తుంది దేవీ కృపవల్ల. అయినా మీ తృప్తికోసం ఓ పదిరోజులు చూడండి. ఈ పదిరోజులూ తాగకుండా గడపగలిగితే యిక అతడు జన్మలో తాగడు. పదిరోజులూ గడిచేక మరోమారురండి. విభూధి,కుంకంయిస్తాను. సుగుణం కన్పిస్తేమంచి బహుమతి యివ్వాలి సుమా!"

తప్పకుండా స్వామీ!"

మొత్తానికి రాక్షసుడి మందు అలవాటు మానిపించటానికి మందు వేయించటం పూర్తయింది. ఇద్దరం తిరుగు ప్రయాణం కట్టాం.

* * * *

ఆరోజునుండి రాక్షసుణ్ణి అతి జాగ్రత్తగా పరిశీలిస్తున్నాం.-నేనూ, మా ఆవిడా రాజకుమారి!

మాకెందుకో రాక్షసుడు ఒక్కవుదుటున మంచి మనిషిగా మారిపోయాడనిపించింది. అతగాడింతవరకు (తాయెత్తు కట్టించుకుని పక్షం అయింది!) తాగిన పాపాన పోలేదు! కాగా పెళ్ళాన్ని అపురూపంగా చూసుకుంటున్నాడు. రాజకుమారిని వారానికొక సినిమాకి తీసికెళ్ళి మా అవిడ నామీద దండెత్తేలా చేస్తున్నాడు! నాతో బావగారి పరాచికాలు - మా ఆవిడకు కొండంత అన్నయ్యగా సపోర్టు!

నాకు చిత్రమనిపించింది. రోడ్సైడ్ మాంత్రికుడికో మహత్తు వుందనిపించింది. గడువు పూర్తయింది గదా ఓసారి ఆ వూరెళ్ళి కూనయ్య పంతులుకు కనపడివద్దాం అనుకుంటుండగా నాకు అదే వూరికి ఆఫీసు పని తగిలింది. మరోప్పడైతే


మన ఆనందమునకు పరమావధి పూర్ణారోగ్యము నిరోగమయిన శరీరము ఆనంద నిలయము వ్యాధిని ప్రేరేపించు శక్తులు అనంతము-వాటితో పోరాడి గెల్చుటకు

# అంబేశ్వర ఆయుర్వేద ఫార్మశీ (రిజిష్టర్డు)

హెడ్డాఫీసు : మా రు టే రు, ప.గో. జిల్లా, (ఆం.ప్ర)

వారి మందులు పూర్తిగా ఆధారపడదగినవి. వెంటనే వ్రాసి సుఖింపుడు.

బ్రాంచి ఆఫీసు : విజయవాడ బీసెంట్ రోడ్, L.I.C. ఆఫీసు ఎదురుగా.

సిక్‌లీవ్ పెట్టి సినిమాకు పోయేవాణ్ణిగాని పన్లోవని కల్పిస్తుంటని కొంపకు ఒప్పుకుని బయల్దేరేను. మా బావగారు (పూర్వాశ్రమంలో రాక్షసుడు) కూడా వద్దామనుకున్నాడుగాని వాళ్ళ మేనేజర్ సెలవివ్వాడు కాడు "రాక్షసుడు!". అంచేత అతగా డొక చక్కటి శాలువా కొని నాకిచ్చి దాన్ని కూనయ్య పంతులుకి బహూకరించమన్నాడు.

రాజకుమారి కోటి నమస్కారాలు చెప్పమంది.

వాటన్నిటిని బాగ్‌లో వేసుకుని ఆ వూరు వెళ్లాను. ఆఫీసువని పూర్తయేసరికి సాయంత్ర మైంది.

స్వాములవారు వుంటారా వుండరా అను కుంటూ పోలీస్ స్టేషనూ పాఠశాల. బృందా వనం దాటేను ... స్వాములవారు కూచునే చోట జనం గుమికూడి వున్నారు—

ఆదుర్దాగా వెళ్ళేనూనేను.

గుంపు మధ్య- కూనయ్యపంతులు ఒకపక్క. ముసలి స్వామి ఒకపక్క వెల్లకిలా పడివున్నారు. సగం శరీరాలు మురుగు కాల్వలో పునీతం అవు తున్నై. ముఖంనిండా ఈగలు ముసురుతున్నై. చచ్చిపోయారనుకుందుకు ... ఇద్దరి పొట్టలు కదు లూనే వున్నై.

"ఏమైందండీ?"

"ఏవుందండీ! పొద్దుట్నుంటి సాయంత్రందాకా వాడ్నీ వీడ్నీ మాయజేసి తృణమో గణమో సంపా యిస్తారు. సాయంత్రంకాగానే తప్పతాగి దిమ్మ తిరిగి పడ్తారు. యిది మామూలేగ!"

ధన్....ధన్...ధనాధన్...ఢమఢమ...టిష్యూ ...ధన్...బాంబులూ, మెషిన్ గన్లూ...అన్నీ నా పక్కనే పేలినట్లనిపించింది.

ఇదెక్కడి ఘోరం! తాగుడు దురలవాటని తెలిసినవాడు, దురలవాటును మాన్పగలవాడు తాగి రోడ్డుమీద రోగిష్టి కుక్కలా దొర్లటమా!? చూసేవాళ్ళకే రోత కలిగించేలా ఉప్పల్లో, మురుగు కాలవలో పొర్లటమా!!

ఏం! డాక్టరుకి జబ్బురాకూడదా? తేలుమంత్రం వేసేవాడికి తేలు కుట్టకూడదా? పాములసర్పయ్యని పాము కరవలేదా!? అలాగే వీళ్ళకూడానూ.

అలాగేంకాదు. డాక్టరుకు జబ్బురావటంవేరు. వీళ్లు తాగుడలవాటుచేసుకోవటం వేరు. వీళ్ళకది దురలవాటని తెలిసి ఎందుకు అలవర్చుకున్నారు? ఓ వేళ మంత్రాలవీ నేర్చుకోకముందు అలవాటు చేసుకొనుండొచ్చు. మంత్రాలొచ్చేక తాయెత్తు కట్టుకుని మాన్పుకోవచ్చుగా! ఏమో! మంగలి విద్యలా యెవరి మంత్రాలు వాళ్ళకు పనిచెయ్య వేమో?

అలాటప్పుడు ఒకరికొకరు తాయెత్తులు కట్టుకో వచ్చుగా. ఏం వీళ్ళ తాయెత్తుల్లో మహత్తులేవా. మహత్తు లేకపోతే మా రాక్షసుడు తాగుడెలా మానేడు?...ఈ అనుమానం తీర్చుకుందామని పక్కనున్న ఆసామిని యిదే ప్రశ్న అడిగేను.

ఆసామి కిసుక్కున నవ్వేడు. నాటుసారాకంపు కొట్టింది. భరించేను. ఆసామి నోరు తెరిచేడు.

"మీకింకా తెలవదా బాబూ! యీళ్ల తాయెత్తు కట్టేక సెవులో 'అబ్బీ నువ్వు తాయెత్తు యిప్పినా, మళ్ళీ తాగినా నీకు పిల్లలు పుట్టరు. యింతకిముందు పుట్టుంటే పదహార్రోజుల్లోగా ఛావ్మని సత్తారు. నువ్వు సంసారానికి దూరమైపోతావు' అన్చెప్తారు. అది నమ్మిన నాయాళ్లు తాగుడు మానేత్తారు.నాలాటి దయిర్నం గల మిలట్రీవోళ్ళు లెక్కచెయ్యకుండా తాగుతూనే వుంటారు. చూడండి బాబూ ... యీ చేతికున్న మూడు తాయెత్తుల్లో రెండు యీడు కట్టి నయ్యి. ఒకటి ఆడు కట్టిందీను. ఈ తాయెత్తులు కట్టేప్పుడల్లా నాకా మాటలు సెప్తానేవుండారు నేను తాగుతూనే వుండా...నా పిల్లలు సావలేదు. ఇంకా ఇద్దరు పుట్టేరుగూడా!"

నేను తెల్లబోయి వినటంతప్ప మరేం చేయలేక పోయాను. ఓ సారి ఆసామిని చూసి, మరోసారి 'స్వామి'ని చూశాను. పెంటకుప్ప మీద తల ఆనించి స్వర్గం చూస్తున్నాడు పాపం.

(జోహార్‌రా గురో! నీ తెలివి ముందు మా సర్వీస్‌కమిషన్ తెలువులన్నీ బలాదూర్! మోసం చేసైనా ఓ రాక్షసుణ్ణి మనిషిని చేయగలిగావ్ నువ్వు ధన్యుడివి. నీలోని రాక్షసత్వాన్ని కూడా చంపుకో..నీ అంత భాగ్యశాలి మరొహడుండడు!)

"మరి వీళ్ళ మెలకువవచ్చేదాకా యిలా పడుం డాల్సిందేనా? వీళ్ళ వాళ్ళెవరూ రారా?" ఇది నా ప్రశ్న.

"ఆ ముసిలాడి సంగతేమోగాని యివతలివాడి పెళ్ళాం అవతల కూచోనుంది!"

నేను అవతలకు చూశాను. నలుగురు ఆడవాళ్ళ మధ్య. లెక్కలేనన్ని మాసికలతో మాసివున్న చీరెను చుట్టుకున్న ఓ ఎముకలపోగు వరాలన్నీ ఏబట్టి అయిపోతూంది-

"పడి నోరుబడిపోను ... ఈ మునసట్టపోడు రోజూ యింతేనమ్మా. సంపాయించిందంతా యిల్లాగే తగలేస్తున్నాడు తల్లీ. ఇంట్లోఅమ్మాబువ్వా అయ్యాబువ్వా అనేపిల్లలు. ఇంటిచుట్టూఎప్పుడిస్తావ్. ఎప్పుడిస్తావ్ అనే అప్పులాళ్లు, నా ప్రాణానికి యములాళ్ళు ఈ వచ్చినోడు ... నేను వేగలేక పోతున్నానమ్మా.ఇంట్లోపిల్లలకి కడుపునిండా కూడు లేదు. కట్టుకుందుకు బట్టలేదు. కప్పుకుందుకు గుడ్డలేదు. అన్నీ తెలిసిన ఈ వచ్చినోడికిమాత్రం తాగుడు కావలసి వచ్చిందమ్మా!"

నేను గుంపులోంచి యివతలికొచ్చేను. నేరుగా కూనయ్య పంతులు పెళ్ళాందగ్గర కెళ్ళేను. జేబు లోని రెండు పది రూపాయల నోట్లు, ఓ అయిదు రూపాయల నోటు తీసి, బావగారిచ్చిన శాలువలో పెట్టి ఆమెకిచ్చి నమస్కారం చేశాను. తెల్లబోయి చూస్తున్న ఆమెతో-

"ఫరవాలేదుంచండి. ఇది దానంకాదు. మీకు చెందాల్సిన ఋణంలో కొంతభాగం మాత్రమే!"

ఆ తర్వాత ఆమె ఏమందో, ఏమనుకుం నాకు తెలీదు. నేనుమాత్రం పచారీ షాపుకెళ్ళి రెండు విబూధిపళ్ళు. కొన్ని కుంకం, సాంబ్రాణి కొనుక్కుని బస్‌స్టాండ్ కేసి నడిచేను!

★

# చలోక్తులు

ఐన్‌స్టీన్ తన సాపేక్ష సిద్ధాంతాన్ని అరటిపండు ఒలచినంత సులభంగా ఒక సందర్భంలో ఇలా వివరించాడు.

"అందమైన అమ్మాయితో గంటసేపు కూర్చున్నా ఒక్క నిముషం మటుకు గడిపి నట్లు వుంటుంది. కాలుతోన్న కుంపటి మీద ఒక్క నిముషం కూర్చున్నా గంటసేపు మంటమీద కూర్చున్నట్లు వుంటుంది."

* * *

భాషాసమస్యమీద దేశంలో చెలరేగిన అలజడి సందర్భంలో ప్రఖ్యాత భారతీయ ఆంగ్ల రచయిత ఆర్. కె. నారాయణ్ ఇలా వ్యాఖ్యానించారు.

"ఈ త్రీ-లాంగ్వేజి ఫార్ములా టూ- లాంగ్వేజి ఫార్ములాగా మారి ఒన్-లాం గ్వేజి ఫార్ములాగా అవతారం ఎత్తి ఆఖరికి "నో-లాంగ్వేజీఫార్ములా"గా స్థిరపడితేగాని మనకు శాంతి లభించదు."

* * *

ఒకసారి చర్చిల్‌తో ఫీల్డ్‌మార్షల్ మాంట్ గామరీ "నేను మద్యం ముట్టను. పొగ త్రాగను. అందుకే నూటికి నూరుపాళ్ళ ఆరోగ్యం కాపాడుకుంటున్నాను" అన్నాడు.

దానికి చర్చిల్ "నేను మద్యం సేవిస్తాను. పొగ త్రాగుతాను. అందుకే నూటికి రెండు వందల పాళ్ళ ఆరోగ్యం కాపాడుకుంటు న్నాను." అన్నాడు.

—తాజీ ప్రసాద్

